# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 229 ఆదివారం 19 - 01 - 2025 పేజిలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


## సింగపూర్‌లో రెండో రోజు సీఎం రేవంత్‌రెడ్డి..

## రూ.3500 కోట్ల ఒప్పందాలపై సంతకాలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతినిధి బృందం సింగపూర్ పర్యటన రెండో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటనలో %ూు ుఙశ్రీవవఎవసఱఖ +శ్రీశీఝశ్రీ ఱఝ జవత్‌వతీ (ూు +ఱజ%) సంస్థ తెలంగాణలో రూ. 3,500 కోట్ల పెట్టుబడులతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి అవగాహన ఒప్పందం (%వీశీఖ%) కుదుర్చుకుంది. మీరా?న్ పేట, ముచ్చర్ల సమీపంలో 100 మెగావాట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విస్తరణ సౌకర్యంతో పాటు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, %ూు% గ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బ్రూనో లోపెజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రగతిశీల విధానాలు, ప్రభుత్వం అందించే సహకారం, ఆధునిక మౌలిక సదుపాయాలు సాంకేతిక ఆవిష్కరణలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రపంచ డేటా సెంటర్ల రాజధానిగా అవతరిస్తోందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపిన %ూు +ఱజ% సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. %×ు% శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా %ూ×% ఆధారిత రంగంలో వస్తున్న మార్పుల్లో హైదరాబాద్ కీలక పాత్ర పోషించగలదని ధీమా వ్యక్తం చేశారు. %ూు +ఱజ% సంస్థ ప్రస్తుతం హైటెక్ సిటీలో డేటా సెంటర్ నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటు ద్వారా తమ కార్యకలాపాలను మరింత విస్తరించనుంది. సంస్థ లక్ష్యంగా దశాబ్దంలో 1 గిగావాట్ సామర్థ్యంతో విస్తరణ చేయాలని భావిస్తోంది. ఈ కాలంలో సుమారు రూ. 26,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అంచనా. తెలంగాణలో ఏర్పాటు కానున్న ఈ అత్యాధునిక డేటా సెంటర్ రాష్ట్ర మౌలిక సదుపాయాలను కొత్త మెరుగులకు తీసుకెళ్తూ, ప్రపంచ డేటా హబ్‌గా హైదరాబాద్‌ను గుర్తింపును సాధించేందుకు తోడ్పడనుంది.

## డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఇవాళ కీలక తీర్పు..



కోల్‌కతా ఆర్జీకార్ మెడికల్ కాలేజీలో పీజీ డాక్టర్ పై అత్యాచారం ఆపై హత్య కేసుకు సంబంధించి సిల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టు ఇవాళ తుది తీర్పు ఇవ్వబోతుంది. గతేడాది ఆగస్ట్9న ఆర్జీకర్ ఆసుపత్రిలో మహిళా డాక్టర్ పై హత్యాచారం ఘటన జరిగింది. నవంబర్ 12నుంచి సిల్దా కోర్టు విచారణ చేపట్టింది. 50 మంది సాక్ష్యాలను పరిశీలించింది. ఈ నెల 9న తుది విచారణ పూర్తయింది. రెండు నెలల పాటు విచారణ జరిపిన సిల్దా కోర్టు శనివారం ఎలాంటి తీర్పు ఇస్తుందనేది దేశ వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణ చేపట్టింది. నిందితుడు సంజయ్‌రాయ్‌కు పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించడం సహా ఆర్జీకార్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తో పాటు పలువుర్ని సీబీఐ ప్రశ్నించింది. అయితే.. ఈ ఘటనకు నిరసనగా ఆర్జీకార్ హాస్పిటల్‌లో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులపై దాడి ఘటన సంచలనం రేపింది. ఈ అంశంపై పశ్చిమ బెంగాల్ సర్కార్‌ను కోల్‌కతా హైకోర్టు తీవ్రంగా మందలించింది. సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని 2లో

## భారత్‌ను విశ్వగురువుగా నిలబెడతాం..



హైదరాబాద్: భారత్‌ను విశ్వగురువుగా నిలపడమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిఅన్నారు. భారత రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని.. రాజ్యాంగం విలువలను, అంబేడ్కర్ ఆశయాలను ప్రజలకు తెలియజేసేందుకే 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమం అన్నారు. ఈ నెల 26 నుంచి 2026 జనవరి 26 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని బీజేపీ నగర కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

## కుంభమేళాకు టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌కు ఆహ్వానం..



ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఘనంగా జరుగుతోంది. ఈ వేడుకలో పాల్గొనేందుకు ప్రతి రోజు కూడా కోట్లాది మంది వస్తున్నారు. ప్రస్తుతం ఈ మహా కుంభమేళా ఒక కార్యక్రమం మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. విదేశీ మీడియా కూడా ఈ మహా కుంభమేళా గురించి విస్తృతంగా కవర్ చేస్తోంది. అయితే ఈ మహా కుంభమేళాకు పలువురు ప్రముఖులను ఆహ్వానించారు. వారిలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కూడా ఉన్నారనేది తాజా సమాచారం.

## కొత్త రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారికి గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి ఉత్తమ్




తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జనవరి 26 నుంచి రాష్ట్రంలో 3 కొత్త పథకాలు షురూ అవ్వవనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అన్నదాతలకు రైతు భరోసా పథకంతో పాటు రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో ఇక ఎంతోమంది ఎదురుచూస్తోన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కూడా అదే రోజు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు.. గ్రామాల్లో సర్వేలు చివర స్టేజ్‌కు వచ్చాయి. ఆ ప్రక్రియలో భాగంలో.. పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే.. ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో.. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని.. హైరానా పడుతున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని 2లో

## తీపి కబురు ఉండనుందా..?



2లో

## కేజ్రీవాల్‌పై దాడి, భగ్గుమన్న ఆప్..




న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. 'ఆమ్ ఆద్మీ పార్టీ' జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై ఇటుకలు, రాళ్లతో దాడి జరిగింది. శనివారంనాడు న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల 2లో

## ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..!

ప్రతి ఏటా ఇంటర్ పరీక్షలు అనగానే ఎన్నో ప్రశ్నలు.. మరెన్నో సందేహాలు. వాటన్నింటికి చెక్ పెట్టి లక్షల మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటోంది తెలంగాణ ఇంటర్ బోర్డు. పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు సమాయత్తం అవుతోంది. పరీక్షల నిర్వహణలో కీలక సంస్కరణలకు ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టింది. ప్రాక్టికల్స్ పరీక్షల్లో అక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటోంది. హాల్ టికెట్ విడుదలను సైతం ముందుకు జరిపి వారం 2లో

## ప్రతి మహిళకు రూ.15.50 లక్షలు.. ప్రభుత్వం బంపర్ ఆఫర్..



2లో

# కొత్త రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారికి గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి ఉత్తమ్

జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో%ొ% కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే.. ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంత్రి ప్రకటనతో.. ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే.. సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

# డాక్టర్‌పై హత్యాచారం కేసులో ఇవాళ కీలక తీర్పు..

విపక్షాలు డిమాండ్ చేశాయి. ఆ క్రమంలోనే ర్యాలీ నిర్వహించారు సీఎం మమతా బెనర్జీ. హత్యాచారం కేసులో నిందితులను ఉరితీయాలన్నారు. కొందరు నిజాలు బయటకు రాకుండా చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఇక కోలకతాలో డాక్టర్‌పై హత్యాచారం కేసును సుమోటోగా స్వీకరించింది సుప్రీం కోర్టు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా చేపట్టాల్సిన చర్యలపై నిపుణులతో నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సంచలనం రేపిన డాక్టర్ హత్యాచారం కేసులో నివేదిక ఇచ్చిన సీబీఐ.. నిందితుడికి మరణ శిక్ష విధించాలని సిఫార్సు చేసింది. సీబీఐ సిఫార్సు చేసినట్టుగా నిందితుడు సంజయ్ రాయ్‌కు మరణ శిక్ష ఖాయమా? మరికొందరి ప్రమేయం కూడా వుందన్న డాక్టర్ అభయ పేరెంట్స్ ఫిర్యాదు కీలకంగా మారనుందా? హత్యాచారం కేసు సహా ఆర్జీకార్‌లో అక్రమాలపై కూడా సిల్దా కోర్టు సంచలన తీర్పు ఇవ్వనుందా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

హత్యాచారం కేసులో మరికొందరి ప్రమేయం ఉందని పేర్కొంటున్న డాక్టర్ అభయ పేరెంట్స్.. ..నిజం తేల్చి..వాళ్లందరికి శిక్ష వేయాలంటున్నారు. తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. వాళ్లతో పాటు యావత్ దేశం సిల్దా కోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వబోతుందని ఆసక్తి ఎదురుచూస్తున్నారు.

# ప్రతి మహిళకు రూ.15.50 లక్షలు.. ప్రభుత్వం బంపర్ ఆఫర్..

రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల(%హాఎ+ం%)ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ - %వీజూహీూ%)సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది.

కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో (%హాఎ+ం%) చేర్చుతారు.

ఇందిరా మహిళాశక్తి పథకం వివరాలు:

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో (%హాఎ+ం%)చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు.

అర్హత:

తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు.

# తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్

## పెద్దమందడి టిడిపి మాజీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలుగువారి ఆత్మగౌరవం కోసం కృషిచేసిన మహనీయులు నందమూరి తారక రామారావు అని పెద్దమందడి టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శ్రీనివాసరెడ్డి వనపర్తి పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుజాతి చరిత్ర ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. రాజకీయాలను సమూలంగా మార్చి చూపించారు. మహిళలకు ఆస్తి హక్కు ఎన్టీఆర్ వల్లే సాధ్యమైందని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో రెండు రూపాయల కిలో బియ్యం పథకం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని అన్నారు. తెలుగు వారికి గౌరవం కోసం ఢిల్లీని గడగడ లాడించి తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. చదువుకున్న వ్యక్తులు రాజకీయాల్లోకి రావాలని ఎన్టీఆర్ కోరుకున్నారని, ఎన్టీఆర్ ఒక ఆదర్శం, ఒక స్ఫూర్తి అని ఆయన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం రావాలని కోరుకున్నారు.




# కేజ్రీవాల్‌పై దాడి, భగ్గుమన్న ఆప్..

ప్రచారంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీ 'గూండాలే' ఈ దాడికి పాల్పడినట్టు ఆప్ ఒక ట్వీట్‌లో ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేసింది.

# తీపి కబురు ఉండనుందా..?

కొత్త సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. మొదటి విడత సమావేశాల తొలిరోజు ఈ నెల 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈసారి పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్?పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..!

కాదు నాలుగు వారాల ముందే డౌన్ లోడ్ చేసుకునే ఆప్షన్ ఇవ్వనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్, మార్చి 5 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు మొత్తం 9.5 లక్షల మంది హాజరూ కానున్నారు. మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల్లో బోర్డు అధికారులు కీలక మార్పులు చేస్తున్నారు. క్వశ్చన్ పేపర్లలోని ప్రతి పేజీలో క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ డిజిటల్ నంబర్‌ను ముద్రించాలని నిర్ణయం తీసుకున్నారు. పేపర్ చివర్లలో దీన్ని ప్రింట్ చేయిస్తే.. అక్కడి వరకూ చింపి వాడుకునే చాన్స్ ఉంటుంది. దీంతో ప్రతి పేజీ మధ్యలో వాటిని ప్రింట్ చేయనున్నారు. దీంతో పేపర్ లీకేజీలకు ఆస్కారం ఉండదు. అంతే కాదు క్వశ్చన్ పేపర్లు ముందుగానే బయటకు రావడాన్ని అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. క్యూఆర్ కోడ్, నంబర్ సాయంతో ఆ ప్రశ్నపత్రం ఎక్కడి నుంచి బయటకు వచ్చిందో ఈజీగా తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో పేపర్ బయటకు తీసుకురావాలంటే అందరిలో భయం ఏర్పడుతుంది. ప్రస్తుతం క్వశ్చన్ పేపర్లను మాములుగానే పేపర్లలో ప్యాక్ చేసి పంపిస్తున్నారు. అయితే, వర్షాలకు అవి తడిచిపోయే అవకాశం ఉంది. ఈసారి తడవకుండా ఉండే కవర్లను వినియోగించాలని భావిస్తున్నారు. కొంతకాలంగా ప్రాక్టికల్స్ నిర్వహణపై అనేక విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇష్టానుసారంగా మార్కులు వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్ నిర్వహించే అన్ని కాలేజీల్లోని ల్యాబ్ లలో సీసీ కెమెరాలు పెట్టాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు కాలేజీ యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చారు.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

## అగ్ర నేత బడే చొక్కారావు మృతి

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మరణించారు. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే ధృవీకరించింది. ఎన్నో ఏళ్లుగా దామోదర్ పోలీసుల హిట్ లిస్టులో ఉన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ఆ చాలా యాక్టీవ్‌గా పనిచేశారు. 6 నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు ఉందని పోలీసుల తెలిపారు. తెలంగాణలోనూ 25లక్షల రివార్డు ఉంది. ఆయన స్వస్థలం%ొ% ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా మృతి చెందినట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో మావోయిస్టులు వెల్లడించారు. 2026 వరకే నక్సల్స్ మనుగడ. ఈలోపల లొంగితే ఓకే. లేకుంటే ఏరివేతే అన్నట్టుగా మావోయిస్టులను హెచ్చరిస్తున్నాయి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు. నిజానికి 2017లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 'ఆపరేషన్ సమాధాన్' ప్రారంభించినప్పుడు కూడా ఇదే రకమైన టార్గెట్ పెట్టుకున్నారు. 2021 జూన్ చివరికి దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని తుడిచేస్తామని చెప్పారు. ఆపరేషన్ సమాధాన్ మావోయిస్టు నిర్మూలనలో చిట్ట చివరి ఆపరేషన్ అన్నారు. ఈ ఆపరేషన్ కోసం హెలికాప్టర్లు, అత్యాధునిక ఆయుధ సామాగ్రితో పాటు లెక్కలేనన్ని నిధులు కేటాయించారు. కానీ ఆపరేషన్ సమాధాన్..సమాధానం లేకుండా ముగిసింది. అయినా కేంద్రం వెనక్కి తగ్గలేదు. 2024 జనవరి నుంచి ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టుల వేట ప్రారంభమైంది. 2026 మార్చి నాటికి ఈ లక్ష్యం పూర్తవుతుందని కేంద్రం చెబుతోంది

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వనపర్తి టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి పార్టీ కార్యాలయంలో తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చి రాజ్యాధికారంలో భాగ్యస్వాములు చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కు దక్కుతుందని కొనియాడారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల్లోనే పార్టీనీ అధికారంలోకి తీసుకొచ్చారని, ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చాటారని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్







కన్వీనర్ బి రాములు, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, ఎండి దస్తగిరి, షకీర్ హుస్సేన్, పెద్దమందడి మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, బలరాం, బాలయ్య, ఎండి గౌస్, వాహిద్ బాలయ్య, బాలరాజు, గొల్ల శంకర్, కృష్ణయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ రైతు భరోసా ఆశ.


- ప్రతి ఎకరానికి ఇస్తామన్నా రూ. 15000/- రైతు భరోసా ఇవ్వాల్సిందే.
- గత రెండు పంటలకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు భరోసా చెల్లించాలి.
- కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం.
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్.



**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల సర్వే పేరుతో ఆశ చూపుతోందని జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీలను నెరవేరుస్తామని ప్రకటించారని. కానీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.
ప్రతి ఎకరానికి మీరు ఇస్తామన్న రైతులకు ?15,000/– రైతు భరోసా ఇవ్వాల్సిందే. మహిళలకు ప్రతీ నెల రూ 2.500, పెన్షన్ దారులకు రూ.4000 ఇవ్వలన్నారు. గత రెండు పంటలకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు భరోసా కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా మీరు చేస్తామన్న రైతు భరోసా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ భయపెట్టి దౌర్జన్యాలు చేస్తే భయపడే ప్రసక్తే లేదు.వాళు చెప్పిన ఆరు గ్యారంటీలు ఇచ్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల పక్షన పోరాడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని ఆయన విమర్శించారు. ఈనెల జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్. గడిచిన ఏడాది కాలంలోనే లక్ష 30 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ భయపెట్టి దౌర్జన్యాలు చేస్తే భయపడే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల హామీల అమలు అయ్యేవరకు ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు.

# మల్లికుదుర్ల గ్రామ శివారులో అక్రమ మట్టి దందా





వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ శివారులో అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్న పట్టించుకోని అధికారులు , గ్రామ శివారులోని సర్వే నెంబర్ 89 లో గత కొద్ది రోజులుగా రాత్రిపూట ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి దందాను టిప్పర్లను, జేసిపి తో తరలిస్తున్నారు .గతంలో కూడా అక్రమ మట్టి దందాను అడ్డుకుని పోలీసులకు టిప్పర్లను పట్టించిన కానీ అధికారులు పట్టించు కోవడం లేదు అని గ్రామస్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా మైనింగ్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసామని గ్రామస్తులు పేర్కొన్నారు రాత్రిపూట ప్రభుత్వ భూమిలో హిటాచి , టిప్పర్లతో మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు . పర్మిషన్ తీసుకున్న సర్వే నెంబరు లో కాకుండా ప్రభుత్వ భూమిలో దాదాపు 5 నుంచి 6 ఎకరాల తవ్వకాలు జరుపుతున్నారు , గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న, ఏ ఒక్క మైనింగ్ రెవెన్యూ శాఖ, పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మంత్రి స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకొని ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతున్నారు అని గతంలో గ్రామ ప్రజలు జెసిబి టిప్పర్ లను పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినప్పటికీ, మరుసటి రోజే టిప్పర్ లను వదిలేయడం గమనార్హం , తిరిగి గ్రామస్తులపైనే కేసు పెడతానని బెదిరించడం జరిగింది అని గ్రామ ప్రజలు వాపోయారు , భూ బకాసురులకు అధికారుల అండదండలు ఉన్నాయనినిద్రావస్థలో మైనింగ్ శాఖ రెవెన్యూ, పోలీస్ అధికారులు. ఉన్నారని ఇప్పటికైనా సర్వే నెంబరు 89 సర్వే చేసి అక్రమంగా మట్టి తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సిపిఐ (ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**జఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:**
సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. సిపిఐ(ఎం) 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల లో చేసిన పోరాటాలను అనుభవాలను, ఎదురైన సమస్యలను సవాళ్లను రాష్ట్ర మహాసభలో చర్చించుకుంటామని తెలియజేశారు. రానున్న మూడు సంవత్సరాలలో చేయవలసిన కర్తవ్యాలను పోరాటాలను ఉద్యమాలను, చర్చించుకుంటాం అన్నారు. భవిష్యత్తు కర్తవ్యాలను రాష్ట్ర మహాసభలో తెలియజేస్తారని అన్నారు. రాష్ట్ర మహాసభలో రాష్ట్రంలో జరగవలసిన పనులను తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాటా సుధాకర్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు శోభ, మండల కమిటీ సభ్యులు ఎస్కే ఇక్బాల్, నల్ల తీగల శ్రీను, నాయకులు ఎర్ర రవి, నీరటి సారయ్య, వెంకటేష్, బొట్టు సమ్మయ్య, యాదయ్య, ముజాహిద్దీన్, పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:**
మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో నక్క సోమయ్య ఇంటి నుండి చిక్కుడు కోమల ఇంటి వరకు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ద్వారా రూ 5లక్షల వ్యయంతో మంజూరు అయిన సీసీ రోడ్ నిర్మాణ పనులను శనివారం కూరపాటి విజయ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు ,మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య,గద్ద కొమురయ్య,లోకిని సాయిలు,దాసరి నాగరాజు, చిలువేరు మల్లయ్య, మ్య పాషా,నక్క సోమయ్య, సింగరవేని నాగరాజు, కొంతం నగేష్,కూరపాటి ఎల్లయ్య, శాగ రాజు , మాచర్ల యాదగిరి, నక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..

తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని.. ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చెప్పిన అబద్దాలకు మహారాష్ట్రలో తన్నారని.. ఇప్పుడు అవే అబద్ధాలను ఢిల్లీలో చెబుతున్నాడని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. మొదటి గ్యారంటీ మహాలక్ష్మీ నుంచి చివరి గ్యారంటీ చేయూత దాకా అన్నింటినీ ఎగ్గొట్టాడని అన్నారు. అన్ని హామీలను ఎగబెట్టి, తూతూమంత్రంగా అర గ్యారంటీ మాత్రమే అమలు చేసి అన్నీ చేసేశా అంటే ఎలా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు.రేవంత్ రెడ్డి అందరికి పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు పెడుతున్నడని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదని.. చివరి హామీ చేయూతకు దిక్కు లేదని హరీశ్‌రావు విమర్శించారు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి అని.. అన్నింట్లో కోతల విధింపే అని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లుగా.. జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు.

# పేదవారికి కళ్యాణ లక్ష్మీ గొప్పవరం.

## రడపాక యాదగిరికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం



**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మాజీ మిలిటెంట్ ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి అనారోగ్యంతో మరణించడంతో వారి మృత దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కడియం వెంట పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ సర్పంచ్ గాదెపాక అనితసుధాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇ వి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**
ప్రముఖ సామాజికవేత్త ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎంసీ, ఈసీ అండ్ వై. ఆర్. సి మెంబర్ అయిన ఇ వి. శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సుబేదారిలోని రెడ్ క్రాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావుకు పలువురు పూలమాలలు వేసి శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిన్న, అంజిరెడ్డి , భాష, అభి, అబ్దుల్లా, శేఖర్ లతో పాటు తదితరులు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు

## ఖమ్మం మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావుకు అభినందనల వెల్లువ...



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం మార్కెట్ నూతన చైర్మన్ గా నియమితులైన యరగర్ల హనుమంతరావు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ యాదవ సోదరులు సారిక పాపారావు, చిలకల ఆదినారాయణ,రావుల శీను, వీర్ల రవికుమార్, పరిటాల వీరబాబు, ఉపేందర్, జక్కుల నరేష్, చెన్నాల మదన్, వెంకటనారాయణ, కోడి హరినాథ్ బాబు, కోడే వీరబాబు, ముత్తయ్య, జంగం రమేష్,మెట్టల కృష్ణ, కర్ణాకర్, గుడిచుట్టు గోపి, రావుల మాధవరావు, గుడిచుట్టి తిరుమలరావు, మల్లేశం ,సార్కి రాము,సత్తి పెద్ద వీరబాబు వీరబాబు, రామారావు, కన్నయ్య, లింగస్వామి,తదితర యాదవ సోదరులు..ఈ సందర్భంగా మాట్లాడుతూ
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దపీట వేశారనడానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమంతరావు నియామకం నిదర్శనం అన్నారు...అదే విధంగా యాదవ ముద్దు బిడ్డ యరగర్ల హనుమంతరావు ని తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన ఖమ్మం అగ్రికల్చర్ మార్కట్ కు చైర్మన్ గా నియమించినందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు....

- అర్హులైన వారందరూకల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి.
- చేగుంట-70 మందికి,నార్సింగ్-21 మొత్తం 91 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ పథకం ద్వారా 91,10,556-00 రూపాయలు పంపిణీ
- ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం మాది.
- సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదు.
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.







**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజల కోసం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు.
శనివారం మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం వడియారం గ్రామంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, చేగుంట తాసిల్దార్ సంబంధిత ప్రజా ప్రతినిధులు,ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.
మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలానికి చేరుకున్న మంత్రివర్యులు కొండా సురేఖ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కళ్యాణ్ లక్ష్మీ షాది ముబారక్ పథకం పేదింటి ఆడపిల్లల పాలిట వరంగా భావించాలని,ఒక ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలను ప్రభుత్వాలు మారినప్పుడు ఆ పథకాలను కొనసాగిస్తుంది అంటే అది మంచి పథకం గా భావించాలని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ ,రైతు రుణమాఫీ, కార్యక్రమాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆ పథకాలు ప్రజలకు తప్పనిసరి అవసరమని గుర్తించి..తర్వాత వచ్చిన ప్రభుత్వం వాటిని కొనసాగించిందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని. పెళ్లి బట్టలు కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం అర్హులను ఆదుకుందన్నారు. ఏ సంక్షేమ పథకమైన మొదలు పెట్టినప్పుడు కొంత సమస్య తలెత్తవచ్చునని, సమస్యలు పరిష్కరించుకొని ఆ పథకం ఆచరణ దిశగా ముందుకు సాగుతుందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళ్యాణ లక్ష్మి షాదీమూరక్ పథకాన్ని కొనసాగిస్తూ చెక్కులను ఇస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలు సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అమలు అవుతాయని మంత్రి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాన అధికారులు తిరుగుతున్నారని రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకొని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. రైతులకు రైతు భరోసా సంవత్సరానికి 12 వేల రూపాయలు రెండు విడతలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.
వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న ప్రతి ఎకరాకి 6000 వేల రూపాయలు రైతు భరోసా అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీలు ఉన్నచోట ఎక్కువగా ఇవ్వడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని చెప్పారు. పేదవాళ్లలో కెల్లా పేదవాళ్లను గుర్తించి మొదట ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివాళ్లు ఎమ్మార్వో కార్యాలయం వెళ్ళి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభలు పెట్టి వాస్తవాలు తెలుసుకొని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. ఏ ఒక్క రూపాయి కూడా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు అనేదే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు వివరించారు. రైతులకు రైతు భరోసా, చేనేతలకు పెన్షన్ ఇచ్చిన తరహాలోని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సత్ఫలితాలను ఇస్తుందన్నారు. గుంట భూమి లేకున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 12,000 ఇవ్వడం జరుగుతుందన్నారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ఈ 12 వేల రూపాయలు అందజేస్తాం. అన్నారు. రేషన్ కార్డులు ఇచ్చుకుంటూ ఇందిరమ్మ ఇండ్ల సెలెక్షన్ జరుగుతుందని తెలిపారు.చిన్న పొరపాటు జరగకుండా సంక్షేమ పథకాలు అమలయేలా పగడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు. పార్టీల కతీతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్న సంక్షేమ పథకాలు అందించలానే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. పేదవారికి కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ గొప్పవరం అన్నారు. గత ప్రభుత్వం హయాంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని, ఈ ప్రభుత్వం కూడా దాని నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు. తెలిపారు. అనంతరం మంత్రి కొండా సురేఖ చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని మంత్రి దుబ్బాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ట్రాన్స్ కో, ఏఈ శంకర్, ఏ.డి.ఈ శృతి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న శ్రీరంగాపురం రంగనాయక స్వామివారి ఆలయం-వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి నియోజకవర్గంలో పేరెన్నిక గన్న శ్రీరంగపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం 1కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఈ నిధుల మంజూరు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రంగనాయక స్వామి ఆలయంతో పాటు శ్రీరంగసముద్రం రిజర్వాయర్ ఉన్నందువలన ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మారిస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచుకోవద్దని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.బోటింగ్ సౌకర్యం, సుందరీ కరణ, లైటింగ్, గార్డెన్స్ నిర్మాణం కాటేజ్ లో ఏర్పాటు,రెస్టారెంట్లు ఏర్పాటు,కాలినడక దారులు లాంటి పలు ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్ : దొడ్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పరీక్షలలో ఉత్తమ ఫలితాలు దిశగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలి. -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





- విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా చర్యలు చేపట్టాలి.
- పదవ తరగతి ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష.

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహణ ఉత్తమ ఫలితాలు సంబంధిత అంశాలపై జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధానోపాధ్యాయులందరూ ఇచ్చిన ప్రొఫార్మాను నింపాలని, పరీక్షలలో ఫెయిల్ అయ్యే విద్యార్థులను గుర్తించి వారు ఏమే అంశాలలో వెనకబడ్డారో తెలుసుకుని వాటిలో ఉత్తీర్ణత పొందే విధంగా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యాబోధన జరగాలన్నారు. 10 తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని కళాశాలలో చేర్పించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో కూడా వారినీ డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు చదువుతారు, పాఠశాలలో మౌలిఖవసతులు పెంచేవిధంగా ప్రయత్నిస్తున్నామని, పిల్లలకు కాన్సెప్ట్ అర్థమయ్యే విధంగా బోధించాలని, విద్యార్థులలో ఆలవచనశక్తి, సృజనాత్మకత పెంచే విధంగా బోధించాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలకు వెళ్ళని పిల్లలను గుర్తించే సర్వేను అందరూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించి బడిబయట పిల్లల వివరాలు సేకరించి వారిని పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. పిల్లలు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం పగడ్బందీగా అమలు జరగాలని చెప్పారు. గ్రౌండ్ బేస్ లెర్నింగ్ అన్ని పాఠశాలలో అమలు జరగాలన్నారు. జిల్లాలోని 96 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు ప్రధానీపాధ్యాయులందరు పదవి తరగతి మార్చి పరిక్షలలో 98.5% ఉత్తీర్ణత సాధిస్తామని కలెక్టర్ కు ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు. జిల్లాలలోని 739 మంది విద్యార్థులు 10 జిపిఏ సాదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రెస్సిపల్ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పగడ్బందీగా ఏర్పాట్లు చెయ్యాలి.

## - పలు శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

## జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు






**జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లా కలెక్టర్ సమావేశాల్లో వివిధ శాఖల అధికారులతో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కలెక్టరేట్ లో యధావిధిగా జెండా ఎగరవేయడం ఉంటుందని జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్ లు తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రాధాన్యతనిస్తూ నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారంతో ముఖ్యఅతిథిల ప్రసంగం తయారు చేయాలన్నారు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, జిల్లా విద్యాశాఖ, ఆరోగ్య, ఆర్టీసీ శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించడానికి ముఖ్య అతిథులను, ప్రజలను మెప్పించే విధంగా సరికొత్త ప్రదర్శనలు చేయాలన్నారు, సైబర్ నేరగాళ్లు, రోడ్డు ప్రమాదాలు యువత మొబైల్ ఫోన్స్ ఇంస్టాగ్రామ్ వాడకం ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని వారిలో చైతన్యం వచ్చే దిశగా సంబంధిత శాఖల ద్వారా స్క్రిప్ట్ నాటకం రూపంలో చూపించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు జాదవ్ దేవ్‌రావ్ ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత : కేటీఆర్

ఆదిలాబాద్ రైతు జాదవ్ దేవ్‌రావ్ ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం రేణిగూడకు చెందిన రైతు జాదవ్ దేవ్‌రావ్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి ఆ రైతు బలన్మరణానికి పాల్పడ్డాడంటే.. ఆ రుణభారం రైతన్నను ఎంత మానసిక వేధనకు గురిచేసిందో అర్థమవుతుందన్నారు. ఆ అన్నదాత నిండు జీవితం బలికావడానికి రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పేరిట చేసిన మహామోసంతోపాటు రైతు వ్యతిరేక విధానాలే ప్రధాన కారణమన్నారు. పదేళ్లపాటు రాజుగా బతికిన రైతన్న ఈ రోజు ఇందిరమ్మ రాజ్యంలో అవస్థల పాలవుతూ అరిగోస పడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ఖాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు**
మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని టిడిపి వరంగల్ పార్లమెంట్ కమిటీ సభ్యుడు బర్ల యాకూబ్ ఆధ్వర్యంలో కాజీపేట లోని ఫాతిమా నగర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బైరి శేషాద్రి, రవీందర్ గుప్తా, కుమార్ స్వామి, చిలువేరు మహేష్, చంద్రగిరి అజయ్ బాబు, మేహరాజు బేగం, బుక్య సరోజన బిజెపి నాయకులు నార్ల గిరి రామలింగం బాబు, మహేంద్ర స్వామి, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు



# తెలుగోడి ఆత్మాభిమాన ప్రతీక "ఎన్టీఆర్"..!!





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలుగు ప్రజల ఆత్మాభిమాన ప్రతీక ఎన్.టి.ఆర్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. శనివారంమాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి కృష్ణ నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని తెలిపారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనవేం సృష్టి%శీ%చారన్నారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు..ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం తాళ్లూరిజీవన్,వాసు,పులిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
ఆదివారం 19-01- 2024


# నిరుపేదలకు దక్కని చోటు...

- జాబితాలో పేరులేని పేదోళ్లు
- సర్వేలో వందలాది మంది దరఖాస్తులు
- తూతూ మంత్రంగానే వ్యవసా కార్మికులకు భరోసా పథకం అమలు
- రఘునాథపాలెం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట సిపిఎం నిరసన
- అర్హులైన పేదలందరికీ 12వేలు పథకం వర్తింప చేయాలి.

సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రఘునాథ పాలెం మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలో రైతు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల పథకం అర్హుల జాబితా ప్రకటనలో నిరుపేద వ్యవసాయ కూలీలకు స్థానం లేకుండా పోయిందని,సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి విమర్శించారు. శనివారం వ్యవసాయ కూలీలతో కలిసిహాహాసీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి వి, అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలో వ్యవసాయ కూలీలు వేలాదిమంది పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని కానీ అమల్లోకి వచ్చేనాటికి ఊరికి 20, 30 పేర్లు మాత్రమే అర్హత పేర్లుగా ప్రకటించారని వారన్నారు. ఉపాధి హామీ పథకం పని దినాలను సాకుగా చూపెడుతూ అర్హులైన కూలీలందరును ఈ పథకం నుండి అనర్హతగా మార్చారని వారన్నారు. జింకల తండ గ్రామంలో సెంటు భూమి కూడా లేని నిరుపేదలను ఈ పథకంలో చేర్చలేదన్నారు. దీనిపై అధికారులు అడగ ఉపాధి హామీ పనులు మీరు చేయలేదని సమాధానం ఇస్తున్నారన్నారు. కానీ ఆ గ్రామంలో పేదలందరికీ ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. ఉపాధి పనులకు చేశారని,కానీ వాళ్లకి ప్లే స్లిప్పులు ఇవ్వలేదన్నారు. కానీ వారు పనులు చేసి ఉన్నారని తెలియజేశారు. గత సంవత్సర కాలంగా వాళ్ళ చేసిన పనుల యొక్క రోజుల యొక్క జాబితా ప్రకటించమని అడిగితే మా వద్ద లేదని బుకాయిస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉన్నప్పటికీ వారిని జాబితాలో చేర్చకపోవడం ముమ్మాటికి సరైన పద్ధతి కాదని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని వారన్నారు. స్థానిక వ్యవసాయ మంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి జరుగుతున్న తప్పులను సవరించి అర్హులైన పేదలందరికీ పథకాన్ని అమలయ్యే విధంగా చూడాలని కోరారు. భవిష్యత్తులో ఈ సమస్య పైన ఆందోళన పోరాటాలు చేయనున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూచిపూడి నరేష్, షేక్ రహీం, మైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.


# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
జిల్లాలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు కొత్త రేషన్ కార్డుల కొరకు మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల దగ్గర దరఖాస్తూ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. జిల్లాలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో కూడా కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా రేషన్ కార్డుల్లో కొత్త కుటుంబ సభ్యుల నమోదు కొరకు కూడా గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు.





**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి
ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.
శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి
అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుంచి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పీడీ మాణిక్యం, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి వ్యవసాయ అధికారి అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు.
దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.


# అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలను పూర్తి చేసి సాగు నిరు అందించాలని రైతుల ఆందోళన



**తెలంగాణ ముచ్చట్లు :**
నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం ఆయకట్టు శివారులో వున్న 70 డిబిఎం ఎస్సారెస్పీ కాలువ అసంపూర్తిగా ఉండడంతో కాలువలో పిచ్చి చెట్లు మొలిచి, ఇసుక పేరుకొని సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎస్సారెస్పీ పిల్ల కాలువలను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతుల వరకు ఎస్ఆర్ఎస్పీ సాగునీటిని అందించాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని లక్ష్మాపురం రైతులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసంపూర్తిగా వదిలిన కాలువలోకి దిగి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నరసయ్య మాట్లాడుతూ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు స్పందించి కాలువను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా ఉన్న కాలువల వలన సాగు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగంటి అంజయ్య, పందిరి మల్లయ్య, జాటోత్ రాజు, గండెల ఉప్పలయ్య,నరేష్,సత్తయ్య, ముత్తయ్య,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు - మహమ్మద్ అంకుస్

**తెలంగాణ ముచ్చట్లు :**
కాజీపేట కడిపికొండ ఆర్ఓబి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు గుంతల మయమైనాయని స్థానిక శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి రెండు రోజుల క్రితం పరిశీలించి తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని గుంతలను పూడ్చివేసి ప్రజలకు, ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేసి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై గుంతలను పూడ్చివేసి పూర్తిగా పనులు చేశారని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాజీపేట ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్ కృతజ్ఞతలు తెలియజేశారు.



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# బైక్ ఆక్సిడెంట్ లో గాయపడిన చంద్రు నాయక్ ను పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల మండల కేంద్రంలోని బైకు ఆక్సిడెంట్ లో గాయపడిన దేవరుప్పుల మండలానికి చెందిన ధరావత్ చంద్రు నాయక్ హైదరాబాదులోని ప్యూర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో చికిత్సపొందుతుండగా. శనివారం విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాస్పిటల్ కు వెళ్ళి చంద్రు నాయక్ ను పరామర్శించి. అక్కడ ఉన్న డాక్టర్ ను చంద్రు నాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్. కార్యక్రమంలో.ధరావత్ రాజు. తదితరులు.పాల్గొన్నారు

# రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా చూడాలి

## ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా

**తెలంగాణ ముచ్చట్లు :** తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరగకుండా దరఖాస్తు చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు అందేలా చర్య తీసుకోవాలని కొన్ని గ్రామాలలో కొన్ని ఇళ్ళను వదిలేసి కొద్ది మందిని మాత్రమే సర్వే చేసి పరిశీలించడం జరిగిందని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా



అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, ఎస్.కె రఫీక్ భాష, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**తెలంగాణ ముచ్చట్లు :**
సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ చేసి ప్రజల గుండెల్లో జన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన వారిలో ఆద్యుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు కొనియాడారు శనివారం 29వ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో కాజీపేట బాపూజీ నగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు
అన్నదాన కార్యక్రమం అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు, బాపూజీ నగర్ టిడిపి 47వ డివిజన్ నాయకులు కలమాల సరస్వతి మహేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి అతిథిగా పార్లమెంట్ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రజల కష్టాలు చూసి ప్రజా సేవ చేయాలని కోరిక తో తన సిని జీవితాన్ని వదిలి రాజకీయాల్లోకి ఎన్టీఆర్ వచ్చారని తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఖ్యాతిని ఢిల్లీ పెద్దలకు తెలిసి వచ్చేలా చేశారని అన్నారు. ప్రజల కోసం వ్యవస్థలు ఉన్నాయని ప్రజలకు తెలియని రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిజమైన ప్రజా నాయకుడిగా ఎన్టీఆర్ కీర్తించబడినారని అన్నారు రెండు రూపాయలకు కిలో బియ్యం, పేద వర్గాలకు పక్కా గృహాలు, చీర దోతి జనతా వస్త్రాలు అందించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్ కి దక్కుతుందని మహిళలకు ఆస్తి హక్కు బడుగు బలహీన దళిత వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి సామాజిక మార్పుకు నాంది పలికిన సంస్కర్త ఎన్టీఆర్ అని వారు కొనియాడారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణా లో నిజమైన స్వాతంత్రాన్ని అందించిన మహా నేత ఎన్టీఆర్ తరతరాలు గుర్తుండి పోతారని అటువంటి మహానేతకు భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా స్వర్గీయ ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఎన్టీఆర్ వర్ధంతి జయంతి లను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో విద్యాసాగర్ రావు తో పాటు స్టేషన్ ఘనపూర్ ఆడహక్ సభ్యులు పుట్ట రజినీకాంత్, హనుమకొండ సాంబయ్య, నరేష్ నాయక్, మేకల రమేష్, కొట్టే దామోదర్, సతీష్, ప్రభాకర్, యాకూబ్ , ఏలీయా, మేహారాజు బేగం, బాబు రావు, అజయ్ బాబు, భద్రయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేయి గొంతులు - లక్ష డప్పులు

## తుంగతుర్తి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా చిప్పలపల్లి నిహారిక మాదిగ ఎన్నిక

- ఫిబ్రవరి 7న జరుగబోయే మహా సభకు ప్రతి మాదిగ తరలి రావాలి
- పలు మృతుల కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సహాయం చేసిన ఏపూరి సోమన్న
- తన ఎన్నిక పట్ల కృతజ్ఞతలు తెలిపిన ట్రాన్స్ జెండర్ నిహారిక మాదిగ





**తెలంగాణ ముచ్చట్లు :**
వేయి గొంతులు లక్ష డప్పులు తుంగతుర్తి నియోజకవర్గం ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా చిప్పలపల్లి నిహారిక మాదిగను, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు చైతు ను బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆదేశాల మేరకు తుంగతుర్తి నియోజకవర్గ వేయి గొంతులు లక్ష డప్పులు కళామండలి అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో శనివారం నాగారం మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కమిటీ వేసి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఎస్సీ వర్గీకరణ సాధనకై సూర్యాపేట జిల్లా నుండి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల ఆక్సిడెంట్ లో మృతి చెందిన ఈటూరు గ్రామానికి చెందిన పేరాల వెంకన్న కుటుంబానికి 5 వేలు , పేరాల జ్యోతి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా చిప్పలపెల్లి మల్లేష్, సి హెచ్ సోమయ్య, మల్లయ్య ఉమ్మడి నల్గొండ జిల్లా కళామండలి అధ్యక్షులు పేరాల యాదగిరి, మాజీ సర్పంచ్ యాదగిరి, పేరాల వెంకన్న, వంగూరి నరేష్ తదితరులు కలిసి మృతుల కుటుంబ సభ్యులకు అందచేశారు . ఈ సందర్భంగా నిహారిక మాదిగ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ ట్రాన్స్ జెండర్ అధ్యక్షులుగా నన్ను ఎన్నుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వేయి గొంతులు లక్ష డప్పులు ఉద్యమానికి, ఎమ్మార్పీఎస్ తీసుకునే ఏ పోరాటానికయినా మా వంతుగా మేము కూడా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు శైలేందర్ మాదిగ , తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు తడకమల్ల పరుశరాములు మాదిగ , నాగారం మండల అధ్యక్షులు వంగూరు నరేష్ మాదిగ , తిరుమలగిరి మండల అధ్యక్షులు కందుకూరు రవి మాదిగ , తుంగతుర్తి మండల అధ్యక్షులు గుడిపాటి కోటేష్ మాదిగ , జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు సంపత్ విష్ణు మాదిగ , నాగారం మండల ఉపాధ్యక్షులు గణపురం ప్రసాద్ మాదిగ ,కార్యదర్శి మామిడి శ్రావణ్ మాదిగ , ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పలపల్లి రాములు మాదిగ,సోమ నరసయ్య మాదిగ , పి మల్లయ్యమాదిగ , ఎం సోమయ్య మాదిగ , సిహెచ్ అంజయ్య మాదిగ , సిహెచ్ సోమయ్య మాదిగ , జి సైదులు మాదిగ , సిహెచ్ లక్ష్మయ్య మాదిగ , వెంపటి రమేష్ మాదిగ , ఎమ్.పరశు రాములు మాదిగ , వంగూరు మహేందర్ మాదిగ , ఆకారపు కృష్ణ మాదిగ , సముద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జనం హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహామనిషి ఎన్టీఆర్

**తెలంగాణ ముచ్చట్లు :** సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు'అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్ నర్సింహ రెడ్డి లు అన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం



గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,నాగేశ్వరరావు,కనకమామిడి నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్,రాజేష్,నల్లమల రమేష్,వేమూరి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి కుమార్ గౌడ్,తలూరి రమేష్,ఎస్ఆరకె చౌదరి,కావూరి వినయ్,శశికాంత్,శివ,స్వరూప్,కావూరి మధు' సురేష్,ఆనంద రావు,రాము,వాసు,నర్సింహ రావు,వంశీ,ప్రభాకర్ రావు,భరత్,శివనంద్ రెడ్డి,సురేష్,వెంకటేష్,లక్ష్మీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం 19-01-2024


# హంస ఈ వయ్యారి వద్ద సోయగాన్ని వరం అడగదా..

8 మే 1995న తమిళనాడులోని ఈరోడ్ లో జన్మించింది అందాల తార ఐశ్వర్య మీనన్. ఈమె కుటుంబం కేరళలోని చేందమంగళని చెందినది. తమిళనాడులోని ఈరోడ్‌లో వెల్లలార్ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించింది ఈ ముద్దుగుమ్మ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పట్టా పొందింది ఈ బ్యూటీ. బాలాజీ మోహన్ దర్శకత్వంలో కధలిల్ సోదప్పువదు యెప్పడి అనే తమిళ చిత్రంతో చలనచిత్ర అరంగేట్రం చేసింది ఈ వయ్యారి. తర్వాత తమిళ రొమాంటిక్ డ్రామా చిత్రం యాపిల్ పెన్నేలో తొలిసారిగా కోమలవల్లి అనే పేరుతో కథానాయకిగా నటించింది. 2013లో %వీ.నా% రమేష్ దర్శకత్వంలో దావసల అనే చిత్రంలో కథానాయకిగా కన్నడ ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ వయ్యారి భామ.

ఐశ్వర్య మీనన్ మాన్‌సూన్ మ్యాంగోస్ అనే సినిమాలో సపోర్టింగ్ రోల్ లో మలయాళ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. 2023లో యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం స్పైలో నిఖిల్ సరసన హీరోయిన్ గా తొలిసారి టాలీవుడ్ మూవీలో నటించింది ఈ భామ. 2024లో తెలుగు యంగ్ హీరో కార్తియకకి జోడిగా భజే వాయు వేగం అనే చిత్రంతో హిట్ అందుకుంది ఈ బ్యూటీ. తెలుగులో ఈ వయ్యారి మరిన్ని సినిమాల్లో నటించే అవకాశం వస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీ అవడం ఖాయం.





తెలుగు ఇండస్ట్రీలో కావాల్సినంత క్రేజ్ ఉంది.. నెత్తిన పెట్టుకుని చూసుకునే నిర్మాతలున్నారు.. అడక్కుండానే కారెక్టర్స్ రాసే దర్శకులున్నారు.. కానీ మన హీరోయిన్ల చూపులు మాత్రం బాలీవుడ్‌పైనే ఉన్నాయి. నార్త్ అంతా మన జపం చేస్తుంటే.. హీరోయిన్లు మాత్రం బాలీవుడ్ బాట పడుతున్నారు. కీర్తి సురేష్, సమంత, రష్మిక ఇలా అంతా ఇప్పుడు బాలీవుడ్డే అంటున్నారు.

బాలీవుడ్ అంటే ఒకప్పుడు అమ్మో అనుకునేవాళ్లు కానీ ఇప్పుడంత సినిమా లేదు.. సీన్ అంతకంటే లేదు. వాళ్లే మనల్ని చూసి వావ్ అంటున్నారు. కానీ హీరోయిన్లు మాత్రం ఇప్పటికీ హిందీ వైపు అడుగులేస్తున్నారు. దీనికి ఒకే కారణం ఉంది. అదే రెమ్యునరేషన్..! అవును.. మన కంటే బాలీవుడ్‌లో డబుల్ పారితోషికం అందుకుంటున్నారు హీరోయిన్లు. రష్మిక మందన్ననే తీసుకోండి.. మన దగ్గర ఎంత పెద్ద సినిమా చేసినా 2 కోట్లకు మించదు రెమ్యునరేషన్. అదే బాలీవుడ్‌లో ఒక్క ప్రాజెక్ట్ సైన్ చేస్తే 10 కోట్ల వరకు పారితోషికం వస్తుందని తెలుస్తుంది. పైగా నేషనల్ వైడ్ క్రేజ్ ఫ్రీ. కీర్తి సురేష్ సైతం బేబీ జాన్ కోసం భారీగానే తీసుకున్నారని ప్రచారం జరుగుతుంది. ఇది ఫ్లాపైనా.. అమ్మడికి ఆఫర్స్ అయితే బానే వస్తున్నాయి.




భారత సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ తమ రాష్ట్ర జట్టుల తరపున రంజీ ట్రోఫీ 2024-25 పోటీలలో పాల్గొనడం లేదు. గాయాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని, వారు %దీజజ×% వైద్య సిబ్బందికి తమ స్థితిని తెలియజేశారని ఓ నివేదిక పేర్కొంది.

విరాట్ కోహ్లీ మెడ నొప్పి కారణంగా ఇంజెక్షన్ తీసుకోవాల్సి వచ్చింది. కేఎల్ రాహుల్ మోచేయి గాయం కారణంగా పంజాబ్‌తో కర్ణాటక మధ్య జరిగే రంజీ ట్రోఫీ మ్యాచ్‌కు దూరంగా ఉంటాడు. జనవరి 23 నుండి ప్రారంభమయ్యే రంజీ ట్రోఫీ రౌండ్‌లో ఈ ఇద్దరు క్రికెటర్లు పాల్గొనడం అసాధ్యం అని %జుఱాచీజతీఱఎఱఅటశీ% నివేదికలో పేర్కొంది.

కోహ్లీ గాయం సిడ్నీ టెస్టు తర్వాత తీవ్రతను పెంచుకుంది. మూడు రోజుల వ్యవధిలో భారత్ ఆ సిరీస్‌ను కోల్పోయిన తర్వాత జనవరి 8న కోహ్లీకి చికిత్స అందించారు. ఢిల్లీ తరఫున సౌరాష్ట్రపై జరిగే రంజీ మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉండకపోవచ్చు.

%దీజజ×% కొత్త పాలసీ ప్రభావం

%దీజజ×% ఇటీవల ఆటగాళ్లపై క్రమశిక్షణ, ఐక్యతను ప్రోత్సహించే కొన్ని కఠినమైన నియమాలను అమలు చేసింది. ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే సెలెక్టర్ల జాతీయ ఛైర్మన్ నుండి అనుమతి తీసుకోవాలి. విదేశీ పర్యటనల సమయంలో కుటుంబాలు కేవలం రెండు వారాలు మాత్రమే ఆటగాళ్లతో పాటు ఉండవచ్చు. వ్యక్తిగత సిబ్బంది హాజరు, వాణిజ్య కార్యక్రమాలపై ఆంక్షలు విధించారు. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే %ఖూా%లో పాల్గొనడంపై నిషేధం, రిటైనర్ ఫీజు కోత వంటి చర్యలు ఉంటాయి.

భారత జట్టు ప్రధాన ఈవెంట్‌లకు సన్నాహాలు

ఈ పరిణామాలు భారత జట్టు %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సిద్ధమవుతున్న వేళ చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ట్రోఫీకి ముందు, ఫిబ్రవరి 6 నుండి భారత్ ఇంగ్లాండ్‌తో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. కోహ్లీ, రాహుల్ రంజీ ట్రోఫీకి దూరంగా ఉన్నప్పటికీ, ఇతర స్టార్ ఆటగాళ్లు పాల్గొంటున్నారు: రిషబ్ పంత్ (ఢిల్లీ) జనవరి 23న తిరిగి రానున్నారు. పంత్ తో పాటూ శుభమన్ గిల్ (పంజాబ్), రవీంద్ర జడేజా (సౌరాష్ట్ర) కూడా తమ జట్ల తరపున ఆడనున్నారు.


విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ గాయాల నుంచి త్వరగా కోలుకుని, భారత జట్టు కోసం కీలక పాత్ర పోషించగలరని ఆశిస్తోంది. రంజీ ట్రోఫీలో వారి గైర్హాజరు దేశవాళీ క్రికెట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ, జట్టు వైద్య సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు.

ఈ పరిస్థితుల్లో, భారత క్రికెట్ బోర్డు గాయాల నివారణ, ఆటగాళ్ల ఆరోగ్యం, ప్రాధాన్యతలపై మరింత స్పష్టతతో చర్యలు తీసుకుంటోంది.




# చలికాలంలో ఈ పండును అస్సలు మిస్ కావొద్దు.. ఎందుకంటే..?

చలికాలం, వర్షాకాలంలో అంటువ్యాధులు, జలుబు, వైరల్ ఫీవర్ లు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వీటిని నివారించాలంటే శరీరంలో రోగ నిరోధక శక్తి బలంగా ఉండటం చాలా అవసరం. చలికాలంలో ఈ ఆరెంజ్ పండ్లను తింటే జలుబు వస్తుందని చాలా మంది అనుకుంటారు. చలికాలంలో ఆరెంజ్ తినడం మంచిదా..? కాదా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. చలికాలంలో ఆరెంజ్ పండ్లను తింటే ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా శరీర రోగ నిరోధక శక్తి కూడా బలపడుతుంది. ఆరెంజ్ లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అయితే చలికాలంలో ఆరెంజ్ పండ్లను తింటే జలుబు, దగ్గు వస్తాయని



చాలా మంది అనుకుంటారు. ఆరెంజ్ తినడం వల్ల శరీరాన్ని జలుబు నుండి కాపాడుతుంది, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

బరువు నియంత్రణ

ఆరెంజ్ పండ్లను తినడం వల్ల బరువు పెరగడం అదుపులో ఉంటుంది. ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువగానూ, ఫైబర్ అధికంగానూ ఉంటుంది. అందువలన మీకు రోజంతా కడుపు ఫుల్ అయిన అనుభూతిని కలిగిస్తుంది.

జాయింట్ పెయిన్ రిలీఫ్

చలికాలంలో ఆరెంజ్ పండ్లను తినడం వల్ల కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Sri Arun Offcet Press. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.com, "Mail I'd: telanganamuchatlu@gmail.com.